ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 07.02.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కులగణన సర్వే గురించి బిసి కుల సంఘాల నేతలకు వివరిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ తెలిపారు.
2. గత 30 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 42 శాతం తగ్గిన మాతా, శిశు మరణాల నిష్పత్తిలో పోలిస్తే దేశంలో మాతా, శిశు మరణాల నిష్పత్తి 83 శాతం తగ్గిందని కేంద్ర ప్రభుత్వం ఈరోజు వెల్లడించింది.
3. కేంద్ర బడ్జెట్ లో లక్ష కోట్ల రూపాయల పన్ను మినహాయింపు ప్రకటన దేశ ద్రవ్యోల్బణంపై ఎటువంటి ప్రభావం చూపదని భారతీయ రిజర్వు బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్ర స్పష్టం చేశారు.
4. ఉత్తరప్రదేశ్, ప్రయాగరాజ్ మహాకుంభమేళాలో త్రివేణి సంగమం వద్ద ఇప్పటి వరకు దాదాపు 40 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.

**PONNAM:**

కులగణన సర్వే గురించి బిసి కుల సంఘాల నేతలకు వివరిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ తెలిపారు. ఈరోజు కరీంనగర్లో మీడియాతో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు సర్వేలో పాల్గొ నరని, కులగణన సర్వేపై మాత్రం అవహేళన చేస్తారని మంత్రి విమర్శించారు. ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు తమ పార్టీసిద్ధంగా ఉందని , BRS నేతలు బీసీ వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశా రు. దేశంలో ఒక మార్గదర్శకంగా ఉండే విధంగా

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం   కుల గణన సర్వే చేసిందని మంత్రి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడు  తూ... తాము సర్వేలకు వ్యతిరేకం కాదంటున్న బీజేపీ నేతలు , బీజేపీ పార్టీ దేశ వ్యాప్తంగా కులగణన సర్వే చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.

పిటిసి, సిద్దిపేట/కరీంనగర్

**MORTALITY RATE:**

గత 30 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 42 శాతం తగ్గిన మాతా, శిశు మరణాల నిష్పత్తిలో పోలిస్తే దేశంలో మాతా, శిశు మరణాల నిష్పత్తి 83 శాతం తగ్గిందని కేంద్ర ప్రభుత్వం ఈరోజు వెల్లడించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జెపి నడ్డా లోక్ సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని తెలియజేశారు. అదే విధంగా శిశు మరణాల రేటు కూడా 65 శాతం తగ్గిందని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా మాతా, శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు, చర్యలే ఇందుకు కారణమని మంత్రి వివరించారు.

NSD

**నల్లగొండ జిల్లా**

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా   ఈరోజు 13 మంది అభ్యర్థులు  16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్    , ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. నామినేషన్లు వేసిన వారిలో బిజెపి పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. మిగతా 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని   కలెక్టర్ పేర్కొన్నారు.

పిటిసి, నల్గొండ

## ఎమ్మెల్సీ నామినేషన్ లు

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఈరోజు భారీగా నామినేషన్ లు దాఖ లయ్యాయి. గ్రాడ్యుయేట్ నామినేషన్ల కోసం 28 మంది తమ నామినేషన్ లు దాఖలు చేయగా , టీచర్స్ ఎమ్మెల్సీ నామినేషన్లు రెండు నామినేషన్లు మొత్తం ఒక్కరోజే 30 మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చే శారు. ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్ నామినేషన్లు 49 , టీచర్స్ నామినేషన్లు 9 , రెండు స్థానాలకు మొత్తం 58 నామినేషన్ లు దాఖలు అయ్యాయి.

పిటిసి, కరీంనగర్

**LS BUDGET:**

2025-26 జనరల్ బడ్జెట్ పై లోక్ సభ ఈరోజు చర్చ చేపట్టింది. దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో కేంద్ర బడ్జెట్ విఫలమైందని కాంగ్రెస్ కు చెందిన దరమ్ వీర్ గాంధి విమర్శించారు. రైతుల ఆత్మహత్యల అంశాన్ని కూడా ఆయన లేవనెత్తారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు MSME ల రంగం ప్రభుత్వ దృష్టిలో లేదని, బడ్జెట్ వాటి అవసరాలపై దృష్టి సారించలేదని ధరమ్ వీర్ గాంధి వ్యాఖ్యానించారు. సమాజ్ వాది పార్టీ కి చెందిన శివపాల్ సింగ్ కూడా కేంద్ర బడ్జెట్ ను విమర్శించారు.

NSD

**KISAN AGRI**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈరోజు హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ కేంద్రంలో మూడు రోజుల కిసాన్ వ్యవసాయ ప్రదర్శన 2025 మూడవ ఎడిష న్ ను ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో ప్రణాళిక రూపకల్పన, సహకారం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగాన్ని తెలిపేందుకు ఈ వ్యవసాయ ప్రదర్శన దోహదపడుతుంది . పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, విధి విధాన రూపకర్తలు , రైతులను ఒకే వేదికపైకి

తీసుకొచ్చేందుకు ఈ అగ్రి షో తోడ్పడుతుంది. వ్యవసాయ పరిశ్రమల్లో వివిధ రంగాలకు చెందిన ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఈ కిసాన్ హైదరాబాద్ 2025 ముఖ్య వేదికగా నిలుస్తుంది. వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, వ్యవసాయ సంబంధిత మొబైల్ యాప్లు తో సహా పెద్ద సంఖ్యలో ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తారు.

PTC, HYD

**LAGACHARLA:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, రోటిబండ తాండ, పులిచర్ల గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూముల సర్వేను రైతులు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది. భూముల సర్వేకు వ్యతిరేకంగా గ్రామస్థులు నిరసన చేపట్టారు. కాగా, ఈ మూడు గ్రామాల్లో పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను పరిపాలనా యంత్రాంగం మోహరించింది. పెద్ద సంఖ్యలో పోలీసులు ఉన్నప్పటికి గ్రామస్థులు నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నిరసన చేపట్టారు. ఈ మూడు గ్రామాల్లో మహిళలు, వృద్ధులతో సహా గ్రామస్థులు ఈ భూ సర్వేను వ్యతిరేకిస్తున్నారు. రోటిబండ తాండా లోని పలు ప్రాంతాల్లో ప్రజలు పోలీసులతో వాగ్వివాదానికి దిగి సర్వేను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**PTC, VKB**

**MONETARY POLICY**

ఇటీవల ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ లో లక్ష కోట్ల రూపాయల పన్ను మినహాయింపు ప్రకటన దేశ ద్రవ్యోల్బణంపై ఎటువంటి ప్రభావం చూపదని భారతీయ రిజర్వు బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్ర వ్యాఖ్యానించారు. వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తూ ద్రవ్యోల్బణ విధాన కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ఈరోజు ప్రకటించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... దేశం 75 శాతం ఉత్పత్తి సామర్థ్యం కలిగివుందని అన్నారు. ఈ పన్ను మినహాయింపు దేశాభివృద్ధికి తోడ్పడుతుందని

ఆయన వివరించారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తో సహా అన్ని అంశాలను వడ్డీ రేటు తగ్గింపు నిర్ణయంలో ద్రవ్యోల్బణ విధాన కమిటీ పరిగణలోకి తీసుకుందని ఆయన పేర్కొన్నారు.

NSD

**<u>ఉర్సు ఉత్సవాలు</u>**

మహబూబాబాద్ జిల్లా , పేమునూరు గ్రామంలో హజరత్ సయ్యద్ అలీ మీరా ధాతర్ దర్గ ఉత్సవాలు  ఘనంగా జరిగాయి. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు దర్గాను దర్శించుకొని భక్తి భావంతో ఆరాధించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ దంపతులు ఈ  ఉత్సవాల్లో పాల్గొని  జెండాలు పట్టుకొని  చాధర్... చాందిని పూల  కలశాలతో, ఫతేహాలు సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

పిటిసి, మహబూబాబాద్

**MAHAKUMBH:**

ఉత్తరప్రదేశ్, ప్రయాగరాజ్ మహాకుంభమేళాలో త్రివేణి సంగమం వద్ద ఇప్పటి వరకు దాదాపు 40 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ప్రయాగరాజ్ లో మకర సంక్రాంతి, మౌని అమావాస్య, బసంతి పంచమి రోజుల్లో మూడు అమృత స్నానాలు పూర్తయినప్పటికి భక్తులు పెద్ద ఎత్తున కుంభమేళాకు తరలివస్తు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. మహాకుంభమేళా ఈనెల 26వ తేది వరకు కొనసాగుతుంది. ఈ ఆద్యాత్మిక కుంభమేళానికి 50 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది.

NSD

**ఆస్పత్రి సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఈరోజు తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ రోగులతో మాట్లాడి ఆస్పత్రి లోని డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. రోగులు పలు సమస్యల ను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రోగుల సమస్యలు పరిష్కరించకపోవడం పట్ల ఆసుపత్రి సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని , అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**SOLAR POWER:**

వంద గిగా వాట్ల సౌర విద్యుత్ సామర్థ్యాన్ని అధిగమించి భారత్ చారిత్రాత్మకమైన మైలురాయిని సాధించి ప్రపంచంలోనే పునరుత్పాధక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలుస్తోంది. సుస్థిరమైన హరిత భవిష్యత్తు అనే దేశ నిబద్ధతకు ఈ ఘటన నిదర్శనమని కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 2030 నాటికి 500 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేసే ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యానికి అనుగుణంగా ఇది ఒక కీలమైన ముందడుగుగా నిలిచిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. గత పదేళ్లలో దేశ ఇంధన రంగం చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందిందని, ఇది ఎంతో స్ఫూర్తిదాయకమని కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు.

**NSD**



**PONNAM:** State BC welfare Minister Ponnam Prabhakar has stated that he will brief leaders from Backward Classes (BC) associations about the caste survey. Speaking to the media in Karimnagar today, Ponnam emphasised that Congress leader Rahul Gandhi has advocated for a nationwide caste survey. Prabhakar criticised BRS leaders for not participating in the survey and for mocking the

concept of a caste survey. He further said that his party is prepared to allocate 42 per cent of electoral seats to BC candidates and demanded that BRS leaders apologise to the BC community. He encouraged anyone who finds errors in the survey process to bring them to his attention. The minister highlighted that the survey's findings would be instrumental in shaping sub-plans and welfare measures. PTC/KMN 11

**LAGACHERLA:** Tension prevailed in Lagacherla, Rotibanda Thanda and Pulicherla villages in Chief Minister Revanth Reddy’s Kodangal constituency today, as farmers opposing the latest move to survey lands to be acquired for setting up a multipurpose industrial park. Villagers were staging protests against the offical move to survey the lands. The administration deployed huge contingents of police forces in the three villages. The three villages have been brought under a heavy security cover. Undeterred by the heavy police presence, however villagers began protests by raising slogans and holding placards. The protestors including women and elderly persons, in the three villages are opposing the land survey tooth and nail. At a few places in Rotibanda thanda, people argued with police and official and demanded that the survey be stopped forthwith. PTC/VKB 11

**SOLAR POWER:** India has achieved a historic milestone by surpassing 100 GW of installed solar power capacity, reinforcing its position as a global leader in renewable energy. The Union Ministry of New and Renewable Energy said in a statement that this achievement is a testament to the nation's commitment to a cleaner, greener future. It marks a significant step toward realizing the ambitious target of 500 GW of non-fossil fuel-based energy capacity by 2030, set by Prime Minister Narendra Modi. The Minister of New and Renewable Energy, Pralhad Joshi, said that India’s energy journey over the past ten years has been historic and inspiring. NSD 9



**KISAN AGRI:** State Agriculture Minister Thummala Nageswara Rao today inaugurated the 3rd edition of the three day KISAN Agri show 2025 at the HITEX Exhibition Center in Madhapur here. The Agri show serves as a catalyst for dialogue, collaboration and exploration of cutting-edge advancements in agriculture and to bring industry leaders, professionals, policymakers, and farmers all under one roof. KISAN Hyderabad 2025 is providing a vibrant platform for exhibitors from diverse sectors of the agricultural industry. The exhibition features an extensive range of products and services, including farm machinery, tractors and implements, and mobile apps for agriculture among other services. The event

attracted a range of exhibitors, from established industry leaders to innovative start-ups, showcasing the latest advancements and solutions. PTC/HYD 11

**MONETARY POLICY:**Reserve Bank of India Governor Sanjay Malhotra has stated that the one lakh crore tax relief announced in the recent Union Budget for the year 2025-26 will not have any significant impact on inflation. Addressing a media query during a press conference following the Monetary Policy Committee's decision to reduce the repo rate by 25 basis points, Malhotra noted that the country has sufficient production capacity, with capacity utilisation levels at 75%. He added that the tax relief will only aid the country's growth. Malhotra emphasised that all factors, including the recent Union Budget, were taken into consideration by the MPC when deciding on the repo rate cuts. NSD 9

**MORTALITY RATE:** The Union government today said the Maternal Mortality Ratio in the country has declined by an impressive 83 per cent, compared to the global reduction of 42 per cent during the past 30 years. Union Health and Family Welfare Minister, J P Nadda informed this in a written reply in the Lok Sabha. He added that the Infant Mortality Rate also dropped by 69 per cent against a global decline of 55 per cent during the same period. The Minister attributed this to various initiatives and measures taken by the Government to improve the maternal and infant health outcomes across the country. NSD 8



**MAHAKUMBH:** Over 40 crore devotees have taken holy dip so far at Triveni Sangam, Mahakumbh. Even after the three Amrit Snan on Makar Sankranti, Mauni Amavasya and Basant Panchami in Prayagraj, the enthusiasm of devotees remains unwavering. The Mahakumbh which began on 13th January will continue till 26th of this month. With 19 days still remaining in the grand event, Uttar Pradesh government is expecting that the number of bathers may exceed 50 crore.President Droupadi Murmu is also likely to visit Prayagraj on 10th February to participate in the sacred ritual at Triveni Sangam. NSD 8

**LS- BUDGET :** The Lok Sabha today took up discussion on the General Budget 2025-26. Initiating the discussion, Dharamvir Gandhi of Congress alleged that the Union Budget has failed to address the agrarian challenges being faced by the country. He also raised the issue of farmers' suicide. Gandhi said the MSME sector is not in the focus of the government and the Budget has not taken care of its needs. Shiv Pal Singh of Samajwadi Party also criticised the Budget. He said farmers are not getting appropriate prices for their produce in the country. He also

raised the issue of prices of fertilizers in the country. Abhishek Banerjee of TMC raised the issue of hike in the prices of LPG cylinders claiming that 1.2 crore households could not refill their cooking gas cylinders. He questioned the government on the issues related to farmers in the country. Participating in the discussion, Rao Rajendra Singh of BJP lauded the Union Budget saying it has taken care of the interests of the poor, farmers and women. He said the government has focused on the well being of farmers and taken several initiatives in this direction. NSD 15

**RTC:** The Telangana Labour Department has invited the RTC Joint Action Committee (JAC) for discussions regarding their ongoing demands. The department has issued a notice asking the JAC representatives to attend talks on10th of this month. The move comes after the RTC JAC served a strike notice on January 27, pressing for their demands. In an effort to resolve the issue, the Labour Department has also summoned the RTC management for discussions. DESK 6



**MALLANNA:** MLC Teenmar Mallanna has strongly reacted to the show-cause notices issued to him, questioning whether speaking for the Backward Classes (BCs) warrants such action. He criticized the move, stating that some leaders were trying to suppress BC voices and distance them from the party. Mallanna also commented on Congress's stance, saying, “the party is clear, but the government is not”. Regarding the notice, Mallanna stated that he would take time until February 12 to respond after consulting with the BC community. DESK 7

**HEADLINES**

1. State BC welfare Minister Ponnam Prabhakar said he will brief leaders from Backward Classes (BC) associations about the caste survey.
2. The Union government says Maternal Mortality Ratio in the country has declined by an impressive 83 per cent, compared to the global reduction of 42 per cent.
3. Reserve Bank of India Governor Sanjay Malhotra says one lakh crore tax relief announced in the recent Union Budget will not have any significant impact on inflation.
4. Lok Sabha today takes up discussion on the General Budget 2025-26.

**ORDER**

PONNAM – MORTALITY RATE – MONETARY POLICY – LAGACHERLA – MALLANNA -

**BREAK**

KISAN AGRI –RTC – LS BUDGET – MAHAKUMBH – SOLAR POWER – OTHER ITEMS IF ANY...